నీటి బకాయిలు రూ.10.92 కోట్లు

- మిర్యాలగూడ మున్సిపాలిటీలో పేరుకుపోయిన నల్లా బిల్లులు
- డిమాండ్ రూ.11.62 కోట్లు
- ఇప్పటివరకు వసూలైంది రూ.63.63 లక్షలు


మిర్యాలగూడ మున్సిపాలిటి భవన సముదాయం

మున్సిపాలిటీలో నల్లా కనెక్షన్లు :	15,433
డిమాండ్ :	రూ. 11.62 కోట్లు
వసూలైంది :	రూ. 63.63 లక్షలు
వసూలు కావాల్సింది	రూ. 10.92 కోట్లు

మిర్యాలగూడ టౌన్ : నల్లా బిల్లుల వసూళ్లల్లో ఏ మాత్రం పురోగతి కనిపించడం లేదు. తాగునీటి విభాగంలో ప్రతి నెలా నల్లా బిల్లులు వసూలు చేసేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఇటీవల విధుల్లో చేరిన జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లకు కూడా బాధ్యతలు అప్పగించారు. అయినా మున్సిపాలిటీలో నల్లా కనెక్షన్ల ద్వారా మున్సిపాలిటీకి రావాల్సిన బకాయిలు మాత్రం రావడం లేదు. ఇవీ చాలా కాలంగా పేరుకుపోతున్నాయి. మిర్యాలగూడ మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డులుండగా నల్లా కనెక్షన్లు 15,433 ఉన్నాయి. వీటిపై రూ.11 కోట్ల 62 లక్షల 39వేల వరకు నీటి బకాయిలు రావాల్సి ఉండగా.. ఇప్పటివరకు రూ.63.63 లక్షలు వసూలు చేశారు. ఇంకా రూ.10.92 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. తాగునీటి సరఫరాలో తరుచూ ఏర్పడుతున్న లోపాలు, పైపులైన్లు నిర్మించిన కొద్ది అక్కడక్కడ లీకేజీలు, నల్లా కనెక్షన్లు తీసుకున్నవారికి నీటి సరఫరా కాకపోవడం తదితర కారణాలతో వినియోగదారులు బిల్లులు చెల్లించేందుకు ముందుకు రావడం లేదన్న ప్రచారం సాగుతోంది.

వసూళ్లను ముమ్మరం చేశాం



నీటి బకాయిలు వంద శాతం వసూలు చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. సిబ్బంది ఇంటింటికి వెళ్లి నల్లా బిల్లులు వసూలు చేస్తున్నారు. నేను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నా. ప్రజలు నల్లా బిల్లులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలి.

– శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

స్పెషల్ డ్రైవ్ ద్వారా చెల్లింపు

మున్సిపాలిటీలో నల్లా బిల్లులు ఎప్పుడైనా చెల్లించాల్సిందేనని అవగాహనకు వచ్చిన ఇంటి యాజమానులు సకాలంలోనే చెల్లిస్తున్నారు. అయితే కొంతమంది నీటి బకాయిలు ఎగవేసేందుకు చూస్తున్నారు. వీరికోసం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సెక్షన్ అధికారి పర్యవేక్షణలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. చెల్లించని వారిని గుర్తించి అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలలో గత రెండు రోజులుగా ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలకు బుధవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి డీఎస్పీ రాజశేఖర్ రాజుతో కలిసి హాజరై మాట్లాడారు. క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుందని ఆ దిశగా ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి విమల, నియోజకవర్గ కన్వీనర్ శోభారాణి, ప్రిన్సిపాల్ జానునాయక్, సరిత, టీజీపీఈటీఏ జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, పీడీలు ఎండీ షమీంఅక్తర్, శ్రీనివాస్‌రెడ్డి, మనోహరి, సైదులు, వెంకట్‌రెడ్డి, చిన్న వెంకటయ్య, ఇందిరా, యుగేందర్, రవీందర్, సావిత్రి, అనిల్, నాగలక్ష్మి, అరుణమ్మ పాల్గొన్నారు.


విజేతలతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, డీఎస్పీ రాజశేఖర్‌రాజు

క్లుప్తంగా

మున్సిపల్ మాజీ చైర్మన్ భార్గవ్‌కు మాతృవియోగం


భార్గవ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నల్లమోతు సిద్దార్థ తదితరులు

మిర్యాలగూడ అర్బన్: మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్ తల్లి తిరునగరు మల్లేశ్వరమ్మ(85) బుధవారం మృతి చెందారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐ అండ్ ఆర్గాన్ డొనేషన్ చైర్మన్ మిట్టపల్లి విజయభాస్కర్ రావు ఆధ్వర్యంలో మల్లేశ్వరమ్మ నేత్రాలను కుటుంబ సభ్యుల అనుమతితో సేకరించి హైదరాబాద్ అగర్వాల్ ఐ హాస్పిటల్‌కు అందజేశారు. కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నల్లమోతు సిద్దార్థ, రేపాల మధుసూదన్, లవకుమార్, గుండా నాగరాజు, కందగట్ల అశోక్ పరామర్శించారు.

ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరం


వేములపల్లిలో ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్న అధికారులు

వేములపల్లి: ఉపాధి హామీ పనులపై బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ నవీన్ మాట్లాడుతూ.. 12 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన 196 పనులకు రూ.3,08,7,677, 45 గ్రామపంచాయతీరాజ్ పనులకు రూ.2,48,56,844 మంజూరయ్యాయన్నారు. గ్రామాల్లో నిర్వహించిన పనుల్లో ఉన్న స్వల్ప అవకతవకలపై రూ.45వేలు రికవరీ చేసినట్లు తెలిపారు. కూలీలకు పనిచేయకుండా వేతనాలు, హరితహారం మొక్కల అంశాల్లో బాధ్యులపై జరిమానా విధించినట్లు చెప్పారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి వేణుగోపాల్ రావు, క్వాలిటీ కంట్రోల్ అధికారి ఫసియొద్దీన్, ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఆర్‌పీ రంజిత్, ఎంపీఓ లలిత, మీరాజుద్దీన్ పాల్గొన్నారు.

యూరియా కోసం అన్నదాతల తిప్పలు

మాడుగులపల్లి : రైతులకు సకాలంలో సరిపడా యూరియా అందించడంలో ప్రభుత్వ అలసత్వం వహిస్తుండడంపై మండల రైతులకు తిప్పలు తప్పడం లేదు. రైతులకు వ్యవసాయ అధికారులకు సరిపడా యూరియా అందించడంతో రైతులు బుధవారం మండల కేంద్రంలోని అద్దంకి- నార్కట్‌పల్లి రహదారిపై ధర్నా చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ కృష్ణయ్య అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు.

యూరియా కోసం ఎగబడిన రైతులు

కొండమల్లేపల్లి (చింతపల్లి): చింతపల్లి మండల పరిధిలోని రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. బుధవారం ఉదయాన్నే రైతులు పలు గ్రామాల నుంచి చింతపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు పెద్ద సంఖ్యలో వచ్చారు. స్థానిక ఎస్ఐ రామ్మూర్తి వ్యవసాయ మార్కెట్‌కు చేరుకొని రైతులను సముదాయించి క్యూ లైన్‌లో ఉన్న వాళ్లకు టోకెన్లు ఇచ్చి వ్యవసాయ అధికారుల ద్వారా యూరియా పంపిణీ చేయడం జరిగింది.

ఆర్థిక అక్షరాస్యత ప్రతిఒక్కరి బాధ్యత


మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

వేములపల్లి: ఆర్థిక అక్షరాస్యత ప్రతిఒక్కరి బాధ్యత అని ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలో టీఎఫ్ఎల్ కౌన్సిల్ సభ్యుడు మాతంగి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల్లో అర్హత కలిగిన ప్రతి దాన్ని ఎంచుకుని నమోదు చేసుకోవాలన్నారు. తద్వారా తమ కుటుంబాలకు ప్రమాద సమయాల్లో, వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అలుగులు పోస్తున్న చెరువులు

నిడమనూరు: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిడమనూరు, తుమ్మడం, వెంకటాపురం చెరువులు అలుగు పోస్తున్నాయి. నిడమనూరు చెరువు అలుగుతో బంకాపురం–నిడమనూరు గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోయాయి. ఆదర్శ పాఠశాల సమీపంలోని లోలెవల్ బ్రిడ్జిపై నిడమనూరు చెరువు వరద రెండు అడుగుల పైన ప్రవహిస్తోంది. సోమారిగూడెంలో ఇంటి ముందుర చెట్టు, ప్రహరీ కూలిపోయింది.

పేద ప్రజలకు అండగా ప్రభుత్వం


పెద్దఅడిశర్లపల్లి : ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

- ఎమ్మెల్యే బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి: పేద ప్రజలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకొని తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణిఏవిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్‌రెడ్డి, పాల్వాయి వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు పున్‌రెడ్డి ధర్మారెడ్డి, మాధవరెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్ జయశ్రీ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

డాక్టర్ రాములునాయక్ సేవలు చిరస్మరణీయం

దేవరకొండ: దేవరకొండ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ నేనావత్ రాములునాయక్ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రాములునాయక్ సంతాప సభకు ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రాములునాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాములునాయక్ మృతి వైద్య రంగానికి, దేవరకొండ ప్రాంతానికి తీరని లోటని అన్నారు. దేవరకొండ ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా పని చేసిన ఆయన మెరుగైన వైద్య సేవలు అందించి ఉత్తమ వైద్యుడిగా ఎన్నో అవార్డులు అందుకున్నారని పేర్కొన్నారు. తన ప్రైవేట్ ఆస్పత్రిలో తక్కువ ఖర్చుతో నిరుపేదలకు వైద్యం అందించారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలంపల్లి నర్సింహ, వేణుధర్ రెడ్డి, జాన్‌యాదవ్, యూనుస్, హన్మంతు వెంకటేష్‌గౌడ్, సైదులు, రేణుక, కృష్ణయ్య, రాంసింగ్, సైదులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.


రాములునాయక్ సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు

మాడుగులపల్లి : ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కేజీబీవీ పాఠశాలను ఆయన తనిఖీ చేసి రికార్డులను, ఆహార పదార్థాల నాణ్యత పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన ఆహారం అందించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు విజృంభించకుండా పాఠశాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, మూత్రశాలలు, స్నానపు గదులు ప్రతిరోజు శుభ్రం చేయాలని అన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి రాణించేలా కృషి చేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సరోజపావని, ఇన్‌చార్జి ఎంపీడీఓ సంగీత, ఎస్‌వో సునీత, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రాదేశిక తుది ఓటరు జాబితా విడుదల

నిడమనూరు : రాష్ట్ర ఎన్నికల ఆదేశాల మేరకు పరిషత్ ఎన్నికలకు అధికారులు ఓటరు జాబితాను విడుదల చేశారు. నిడమనూరు మండలంలోని 29 గ్రామ పంచాయతీలను 13 ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా ఓటరు జాబితాను బుధవారం ప్రదర్శించారు. ఊరుపాక ప్రాదేశిక నియోజకవర్గంలో 2,292 ఓట్లు ఉన్నాయి. ఎర్రబెల్లిలో 3,479, ఊట్కూరులో 2,375, ముప్పారంలో 2,425, నిడమనూరు–1లో 2,774, నిడమనూరు–2లో 2,546, వేంపాడు 2,206, వల్లాభపురం 2,982, తుమ్మడం 2,841ఓట్లతో విభజించారు. 13 ప్రాదేశిక నియోజకవర్గాల్లో పురుషులు 17,516, స్త్రీలు 18,577 ఓటర్లు మొత్తంగా 36వేల94 ఓటర్లు ఉన్నారు.

నిలిచిన రాకపోకలు


వాగు ఉధృతికి కొట్టుకుపోయిన ఊట్కూరు బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు

నిడమనూరు : నిడమనూరు మండలంలోని ఊట్కూరు వాగుపై బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కొట్టుకపోయింది. ఆర్నేళ్లుగా రూ.3.25 కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతున్నాయి. దీంతో దిగువన అప్రోచ్ రోడ్డు, బ్రిడ్జి నిర్మించారు. బ్రిడ్జి కొట్టుకపోవడంతో ఊట్కూరు–నందికొండవారిగూడెం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఊట్కూరు గ్రామ ప్రజలు నల్లగొండ రోడ్డు మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. 100 మీటర్ల పొడవు, 7.5 మీటర్ల వెడల్పుతో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం సాగుతోంది. నిర్మాణ సామగ్రి, ఇసుక కొట్టుకపోయింది.

చాకలి ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించాలి


హాలియా: ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


మిర్యాలగూడ అర్బన్ : సీపీఎం ఆధ్వర్యంలో..


కొండమల్లేపల్లి : చాకలి ఐలమ్మ చిత్రపటం ఎదుట నివాళులర్పిస్తున్న నాయకులు


వేములపల్లి : ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : వీరనారి చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు దైద శ్రీనివాస్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం మిర్యాలగూడలో పట్టణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ రోడ్డులో గల ఆమె విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వెంకన్న, సంజయ్‌కుమార్, ఉబ్బపల్లి శంకర్, శ్రీకాంత్, పవన్ తదితరులున్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలోని హనుమాన్‌పేట సాగర్ రోడ్డులో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కర్నాటి శివరామకృష్ణ, నల్లగంతుల నాగభూషణం, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాటం నేటి సమాజానికి ఆదర్శం

హాలియా : విసునూరు దొరలకు ఎదురొడ్డి నిలిచిన చిట్యాల ఐలమ్మ పోరాటం నేటి సమాజానికి ఆదర్శమని రజక సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎడారి నరేష్ అన్నారు. బుధవారం హాలియా పట్టణంలో ఐలమ్మ 40వ వర్ధంతిని ఐలమ్మ రజక సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి వట్టికోటి శ్రీను, పట్టణ అధ్యక్షుడు జూపల్లి కృష్ణ, మండల యూత్ అధ్యక్షుడు జూపల్లి కోటేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు పాదిల శ్రీనివాస్, సురభి రాంబాబు, నాయకులు చేగొండి కృష్ణ యాదవ్, జూపల్లి, అనుముల మహేష్, అనుముల అనిల్ తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ అర్బన్: చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మిర్యాలగూడలోని సీపీఎం కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రవినాయక్, నాయకులు చొగాని సీతారాములు, బావండ్ల పాండు, మల్లు గౌతంరెడ్డి, తిరుపతి రామ్మూర్తి, దేశిరాంనాయక్, మల్లయ్య, గోవర్ధన, అరుణ, చొగాని వెంకన్న, పాపిరెడ్డి, నాగేశ్వర్‌రావు, రామారావు, మున్నీ, మణెమ్మ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాటం నేటి యువతకు స్ఫూర్తి

వేములపల్లి: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ నేటి యువతకు స్ఫూర్తి అని మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం వేములపల్లి మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రొండి శ్రీనివాస్, పాల్వాయి రాంరెడ్డి, కోడిరెక్క వెంకన్న, వడ్డెగాని సైదులు, రేణయ్య, సైదులు, వెంకన్న, వీరయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

దేవరకొండ: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ దొరల గడీలను కూల్చిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు తూం బుచ్చిరెడ్డి, ఎం.డి. మైనొద్దీన్, దేప సుదర్శన్‌రెడ్డి, నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, జూలూరి వెంకట్రాములు, నూనె వెంకటేశ్వర్లు, రాంరెడ్డి తదితరులున్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

దేవరకొండ: దేవరకొండలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్ మాట్లాడుతూ నిజాంను ఎదురించి పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల రామ్, నేతాళ్ల వెంకటేష్, బెజవాడ శేఖర్, నక్క వెంకటేష్, వస్కుల సుధాకర్, అంకూరి నర్సింహ, చండీశ్వర్, హరి పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బూషరాజుల కృష్ణయ్య, సంఘం నాయకులు విజయ, వెంకన్న, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, దుర్గయ్య, వేణు, రాము, రమేష్‌జి, నాగరాజు చంద్రమౌళిపాల్గొన్నారు.

ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో..

నాగార్జునసాగర్‌లో చాలిక ఐలమ్మ వర్ధంతిని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సైదమ్మ, షహరాబాను, తులసి, సత్యమ్మ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద రజక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, నాయకులు అర్వపల్లి సరితనర్సింహ, రమావత్ లాలునాయక్, జగన్, వెంకటేష్, అందుగుల లింగయ్య, భూతరాజు భరత్‌కుమార్, ఎరుకొండ రాము, వరికుప్పల శ్రీను, వస్కుల శ్రీను, రజక సంఘం అధ్యక్షుడు భూతరాజు సైదులు, భూతరాజు సత్తయ్య, స్వామి, దాసు, యాదయ్య, శ్రీను, పాల్గొన్నారు.


నాగార్జునసాగర్ : ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు


దేవరకొండ: బీజేపీ ఆధ్వర్యంలో..


నాగార్జునసాగర్‌లో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మహిళా సంఘం నాయకులు

ఆందోళన యాధృచ్ఛికంగా జరిగిందే..

దేవరకొండ: ఎవరినీ కావాలని ఇబ్బంది పెట్టడం తమ ఉద్దేశం కాదని ఆర్యవైశ్య సంఘం దేవరకొండ పట్టణ అధ్యక్షుడు చీదెళ్ల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేశ్ శోభాయాత్ర సందర్భంగా గత శుక్రవారం పట్టణంలోని డిండి చౌరస్తా వద్ద జరిగిన స్వల్ప ఆందోళన యాధృచ్ఛికమే తప్ప ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని, కొందరు ఆ ఘటనను వక్రీకరించడం బాధాకరమన్నారు. స్థానిక పోలీస్ అధికారులు సైతం శోభాయాత్ర నిర్వహణకు తమకు సంపూర్ణ సహకారం అందించారని ఆయన తెలిపారు. స్థానికంగా జరిగిన ఆ ఘటనలో స్థానిక పోలీస్ అధికారుల మనసు నొచ్చుకుంటే క్షమాపణ కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు పానుగంటి మల్లయ్య, కళ్యాణ మండపం అధ్యక్షుడు వాసా వెంకటేశ్వర్లు, కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు, నీలా సంజీవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే మార్గ నిర్దేశకులు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎస్పీ శరత్‌చంద్రపవార్

మిర్యాలగూడ : సమాజానికి ఉపాధ్యాయులే మార్గ నిర్దేశకులేనని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి పట్టణంలోని ఎస్‌వీ గార్డెన్‌లో నియోజకవర్గస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్‌నాయక్, శ్రీపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉంద న్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఏ రంగంలోనైనా రాణించాలంటే విద్య తప్పనిసరి అని, ఆ విద్యను బోధించే ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, ఎంఈఓలు బాలునాయక్, బాలాజీనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.